క్లుప్తంగా

బీఆర్ఎస్ ఆందోళనకు ఎమ్మెల్సీ కోటిరెడ్డి దూరం

హాలియా : మంత్రి కేటీఆర్ పిలుపు మేరకు నాగార్జునసాగర్ నియోజకవర్గ పరిధిలోని హాలియా మున్సిపాలిటీ కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన గ్యాస్ ధర పెంపుపై ఆందోళన కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి పాల్గొనకపోవడం చర్చనీయాంశంగా మారింది. నిన్న, మొన్నటి వరకు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ ఇరువురు కలిసి పలు ప్రభుత్వ సంక్షేమ పథకాల పంపిణీ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆ తరువాత ఏమైందో ఏమో కానీ ఇరువురి మధ్య కొద్ది రోజులుగా అధిపత్యపోరు నడుస్తున్న కారణంగా నియోజకవర్గంలోని బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆందోళనకు గురి అవుతున్నారు.

సబ్సిడీని రాష్ట్ర ప్రభుత్వం భరించాలి

దేవరకొండ : వంటగ్యాస్‌పై సబ్సిడీని రాష్ట్ర ప్రభుత్వం భరించాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు డాక్టర్ రవినాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం గ్యాస్ సిలిండర్ల ధరలను పెంచితే రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ ధర్నాలకు పిలుపునివ్వడం విడ్డూరమని తెలిపారు. పేదలను ఆదుకోవాల్సిన రాష్ట్ర ప్రభుత్వమే ధర్నాలకు పిలుపునిస్తే పేదలకు ఏం న్యాయం చేస్తారని పేర్కొన్నారు. వెంటనే పేదలపై మోపుతున్న ధరల భారాన్ని తగ్గించే దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

మిర్యాలగూడ : వేములపల్లి మండలంలోని ఆమనగల్లు మూసీ వాగు నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను శుక్రవారం పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శ్రీను శుక్రవారం తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం కేతేపల్లి మండలం బీమారం గ్రామానికి చెందిన కుంచం నాగరాజు, బెంజారపు సంతోష్‌లు ప్రభుత్వ అనుమతులు లేకుండా తమ ట్రాక్టర్ల ద్వారా గ్రామంలోని మూసీ నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా గ్రామ శివారులో పట్టుకున్నట్లు తెలిపారు. ఈమేరకు నాగరాజు, సంతోష్‌లతోపాటు ట్రాక్టర్లపై కేసులు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

విద్యార్థులకు నోట్‌బుక్స్ అందజేత



నోట్‌బుక్స్ అందజేస్తున్న దాతలు

కొండమల్లేపల్లి : మండల కేంద్రానికి చెందిన వ్యాపారి పాలెట్టి శ్రీనివాస్, అరుణకుమారి దంపతులు తమ కుమారుడు సాయిరాం జ్ఞాపకార్థం కొండమల్లేపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు శుక్రవారం రూ.30వేల విలువైన నోట్‌బుక్స్, పెన్నులను అందజేశారు. ఈ కార్యక్రమంలో చందూరి వెంకటేశ్వర్లు, రాష్ట్ర పరిశీలకులు శంకయ్య, హెచ్‌ఎం మంద సత్యనారాయణ, చేరుపల్లి శ్రీనివాసులు, సముద్రాల శ్రీనివాస్, నల్లా నర్సింహా, కొర్ర లోక్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు ఫిర్యాదు

చింతపల్లి :మండల పరిధిలోని మధనాపురం గ్రామ శివారులోని సర్వే నంబర్ 89లో అక్రమ రిజిస్ట్రేషన్ చేశారంటూ ఆరోపిస్తూ శుక్రవారం తహసీల్దార్‌కు రెడ్డగోని పెద్దయ్య ఫిర్యాదు చేశాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వికలాంగుడైన తనకు తెలియకుండా తన అన్న భార్య రెడ్డగోని ధనమ్మ తన తండ్రి నర్సింహా పేరిట ఉన్న ఒక ఎకరం భూమిని తన పేరిట చేసుకొని విక్రయించారని ఆరోపించారు. ఈ విషయమై విచారణ జరిపి వికలాంగుడినైన తనకు న్యాయం చేయాలని కోరాడు.

నిధుల దుర్వినియోగంపై డీపీఓకు ఫిర్యాదు

కొండమల్లేపల్లి : మండలంలోని దోనియాల గ్రామ సర్పంచ్ కల్లు కవిత నిధుల దుర్వినియోగానికి పాల్పడిందని ఆరోపిస్తూ శుక్రవారం వార్డు సభ్యులు జిల్లా పంచాయతీ అధికారికి(డీపీఓ)కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ సంతకాలు ఫోర్జరీ చేసి తీర్మానాలను ఆమోదించారని, అక్రమ ఇంటి నిర్మాణాలకు కార్యదర్శి అనుమతులు ఇచ్చారని, ఎలాంటి సమావేశాలు లేకుండా తీర్మానాలు చేసినట్లు ఆరోపించారు. గ్రామంలోని రియలేస్టేట్ లే అవుట్లు చట్ట విరుద్ధంగా అనుమతులు ఇచ్చారని పేర్కొన్నారు. రూ.5లక్షలతో నిర్మించిన వాటర్ ట్యాంక్‌ను తాగు నీటి అవసరాలకు వినియోగించకుండా వస్తువులు భద్రపరుస్తున్నారని అన్నారు. సర్పంచ్ స్థానికంగా ఉండకుండా హైదరాబాద్‌లో ఉన్నట్లు ఆరోపించారు. తక్షణమే సర్పంచ్, పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరినట్లు తెలిపారు.

ఆర్థిక సాయం అందజేత

త్రిపురారం : మండలంలోని కంపాసాగర్ గ్రామ పంచాయతీకి చెందిన యడవెల్లి పాపయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. ఆ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కొండ భాస్కర్ బాధిత కుటుంబ సభ్యులకు రూ 5 వేలు ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ అవిరెండ్ల మట్టయ్య, లక్ష్మా రెడ్డి, రంగా రెడ్డి, లింగయ్య, వెంకటయ్య పాల్గొన్నారు.

'డబుల్' జాబితాలో అవకతవకలు..

రీ వెరిఫికేషన్ చేయాలని ఆర్డీఓ కార్యాలయం ఎదుట కాంగ్రెస్ ధర్నా

- ఆర్డీఓ ఛాంబర్‌లోకి దూసుకెళ్లిన ఆందోళనకారులు
- పలు వార్డుల్లో డ్రా ను బహిష్కరించిన అధికార పార్టీ కౌన్సిలర్లు



మిర్యాలగూడ ఆర్డీఓతో వాగ్వాదం చేస్తున్న కాంగ్రెస్ కౌన్సిలర్లు, దరఖాస్తుదారులు



మిర్యాలగూడ ఆర్డీఓ ఛాంబర్ బయట తోపులాట



దేవరకొండ : ఆర్డీఓకు వినతిపత్రం అందజేస్తున్న దరఖాస్తుదారులు

మిర్యాలగూడ టౌన్ : డబుల్ బెడ్ రూం ఇళ్ల దరఖాస్తు చేసుకున్న ఆశావహుల ఇంటికి వెళ్లి నిర్వహించిన సర్వే అనంతరం విడుదల చేసిన అర్హుల జాబితాలో అవకతవకలు జరిగాయని, తిరిగి రీ వెరిఫికేషన్ చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ జాబితాలో పేదలకు న్యాయం జరగలేదని మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డితో పాటు పలు వార్డుల కౌన్సిలర్లు ఆర్డీఓ చెన్నయ్యతో సమావేశమయ్యారు. అధికార పార్టీ వారు ఇచ్చిన జాబితానే ఫైనల్ చేసి జాబితాను ప్రకటించారని ఆ జాబితాలో ఎక్కువ శాతం ఇళ్లు ఉన్నవారు. పెళ్లికాని ఉన్నారని, ఒకే ఇంట్లో ఇద్దరికి అవకాశం కల్పించారని, దీంతో అర్హులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని కౌన్సిలర్లు ఆర్డీఓకు వివరించారు. ఈ విషయంపై ఆందోళనకారులకు వివరించేందుకు ఆర్డీఓ ఛాంబర్స్ నుంచి బయటకు వస్తుండగా ఒక్కసారిగా ఆందోళనకారులు చొచ్చుకురావడంతో అక్కడ తోపులాట చోటుచేసుకుంది. దీంతో ఆర్డీఓ ను తన ఛాంబర్స్‌లోకి తీసుకెళ్లగా, ఆ ఛాంబర్‌లో ఆందోళకారులు వెళ్లేందుకు యత్నించగా పోలీసులు, కాంగ్రెస్ కౌన్సిలర్లు, ఆశావహులు మధ్య తోపులాట జరిగి కొంత సేపు ఉద్రిక్తత నెలకొంది. అదే సమయంలో ఆర్డీఓ కార్యాలయం వద్ద బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పెంచిన గ్యాస్ ధరలపై ధర్నా జరుగుతుండగా ధర్నాకు వచ్చిన వారిలో కూడా జాబితాలో పేరు రాకవపోడంతో వీరు కూడా ఆర్డీఓ కార్యాలయం వద్దకు చొచ్చుకొచ్చారు. దీంతో మరింత ఉద్రిక్తత నెలకొంది. వన్ టౌన్ సీఐ రాఘవేంద్ర, ఎస్ఐ బోలిశెట్టి సుధీర్‌కుమార్‌లు ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా జాగ్రత్త పడ్డారు. అనంతరం ఆర్డీఓ చెన్నయ్య మాట్లాడుతూ ఏ వార్డు వారికి ఆ వార్డుల్లోనే మీ దరఖాస్తులు ఎందుకు తిరస్కరణకు గురయ్యాయో స్పష్టంగా వివరిస్తామని చెప్పారు. తిరిగి దరఖాస్తు చేసుకునే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. దీంతో సమస్య సద్దుమణిగింది. ఈ ఆందోళన కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ బండి యాదగిరిరెడ్డి, దేశిడి శేఖర్‌రెడ్డి, ముదిరెడ్డి నర్సిరెడ్డి, రవినాయక్, చల్లా నాగమ్మవెంకన్న, జానీ, నాయకులు తమ్మడబోయిన అర్జున్, చిలుకూరి బాలు, పొలగాని వెంకటేష్‌లతో పాటు పలువురు నాయకులు తదితరులున్నారు.

జాబితాను రద్దు చేయాలని..

మిర్యాలగూడ అర్బన్ : పట్టణంలోని వార్డుల్లో డ్రా తీసేందుకు ఏర్పాట్లు చేసిన అధికారులకు సైతం దరఖాస్తుదారుల నుంచి నిసరన ఎదురైంది. డ్రా లో అవకతవకలు జరిగియాని జాబితాను రద్దు చేయాలని కొన్ని చోట్ల ఆందోళనకు దిగిన స్థానికులు.. అధికారులు, వార్డు ప్రజా ప్రతినిధులతో వాగ్వాదానికి దిగారు. పట్టణంలోని 39వ వార్డులో మెత్తం 122మంది దరఖాస్తుదారులు ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకోగా వారిలో 28మంది అర్హులుగా గుర్తించిన అధికారులు నాలుగు ఇళ్లు ఇచ్చేందుకు డ్రా తీసేందుకు ఏర్పాటు చేశారు. దీంతో స్థానిక అధికార పార్టీ కౌన్సిలర్ తలకోల సుజాత వార్డులో చాలామంది పేదలున్నారని మరో నాలుగు ఇండ్లు కేటాయించాలని కోరడంతో తిరిగి అప్లికేషన్లు పెట్టుకోవాలని సూచించడంతో మరో 30మంది దరఖాస్తు చేసుకున్నారు. అప్పటికీ నాలుగు ఇళ్లు మాత్రమే ఇస్తామని చెప్పి డ్రా తీసేందుకు ఏర్పాట్లు చేయడంతో అధికార పార్టీ కౌన్సిలర్ డ్రాను బహిష్కరించారు. అనంతరం వార్డు ప్రజలతో కలిసి నిరసనలో పాల్గొన్నారు. అదే విధంగా పట్టణంలోని 3వ వార్డులో తమకు ఇళ్లు రాలేదని ఆవేదనతో అధికార పార్టీ కౌన్సిలర్ బంటు రమేష్‌పై దరఖాస్తుదారులు దాడికి దిగారు. దీంతో తనపై దాడి చేసిన వరిపై వన్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

దేవరకొండలో..

దేవరకొండ : దేవరకొండ మున్సిపాలిటీకి సంబంధించి అర్హులకు డబుల్ బెడ్రూం ఇళ్లను కేటాయించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం దేవరకొండలో బీజేపీ నాయకులు పలువురు దరఖాస్తుదారులతో కలిసి ఆందోళన చేపట్టారు. స్థానిక ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించేందుకు గాను బీజేపీ నాయకులు ప్రయత్నించడంతో పోలీసులు వారిని అడ్డుకున్నారు. దీంతో కొద్దిసేపు స్వల్ప ఉద్రిక్తత నెలకొంది. దేవరకొండ ఆర్డీఓ గోపిరాం అక్కడికి రావడంతో నాయకులు, దరఖాస్తుదారులు గురువారం రాత్రి డ్రా పద్ధతిన నిర్వహించిన లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలు జరిగాయని ఆరోపించారు. అంతేగాకుండా అనర్హులకు ఇళ్లను కేటాయించారని, వెంటనే రీ సర్వే నిర్వహించి అర్హులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. దీంతో అక్కడి నుంచి స్థానిక తహసీల్దార్ కార్యాలయానికి వారిని పిలిపించి ఆర్డీఓ మాట్లాడారు. వార్డుల వారిగా ప్రకటించిన జాబితాకు సంబంధించి అధికారులు సర్వే సక్రమంగా చేయలేదని మహిళలు కార్యాలయం ఎదుట బైఠాయించారు.అర్హులందరికి ఈ న్యాయం చేస్తామని ఆయన హామీనిచ్చారు. సర్వేకు సంబంధించి నివేదికలను తెప్పించుకొని పరిశీలిస్తామని పేర్కొన్నారు. అనంతరం ఆర్డీఓకు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుండాల అంజయ్య, కర్నాటి సురేష్, ఏటి.కృష్ణ, గాజుల మురళీ, వస్కుల సుధాకర్, జల్దా భాస్కర్, గణేశ్, రెడ్డి శంకర్, విజయ్ పాల్గొన్నారు.

కార్మికులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం



మాట్లాడుతున్న లక్ష్మీనారాయణ

మిర్యాలగూడ : గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు చిన పాక లక్ష్మీనారాయణ అన్నారు. శుక్రవారం వేములపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామాల్లో నర్సరీ, పారిశుద్ధ్యం, వీధి దీపాల నిర్వహణ వంటి పనులను చేయించుకున్నప్పటికీ కనీస వేతనం కూడా అందించడంలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నియమించిన పీఆర్‌సీ కమిటీ సిఫారసు ప్రకారం జీఓనంబర్ 60కు అనుగుణంగా వేతనాలను పెంచాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సమస్యలను పరిష్కరించకపోతే ఈనెల 13, 14 తేదీల్లో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని కలెక్టరేట్ల ఎదుట నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు రొండి శ్రీనివాస్, కోడిరెక్క వెంకన్న, పుట్టల ఉదయ్, లక్ష్మీ, మోహన్ రెడ్డి, సతీష్, వెంకటయ్య, లింగయ్య, శాంతి, శ్రీను, శ్యామ్, రాజేష్, గ్రామపంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

అధికారుల గైర్హాజరుపై సభ్యుల ఆగ్రహం



మాట్లాడుతున్న ఎంపీపీ వెంకటేశ్వర్లు

గుర్రంపోడు : మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి సగం మందికి పైగా అధికారులు హాజరుకాకపోవడంపై సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమావేశం శుక్రవారం ఎంపీపీ మంచికంటి వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశాలకు అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని ఆదేశాలు ఉన్నా సగం శాఖల అధికారులు హాజరుకాకపోతే ఆయా శాఖలపై చర్చ ఎలా జరుగుతుందని ఎంపీపీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపీపీ ఆదేశాల మేరకు హాజరుకాని అధికారులపై చర్యకు జిల్లా కలెక్టర్‌కు నివేదిక పంపాలని సభలో ఏకగ్రీవ తీర్మానాన్ని ఆమోదిస్తున్నట్లు ఎంపీడీఓ శ్రీపాద సుధాకర్ తెలిపారు. ఏఎమ్మార్పీ ఆయకట్టుకు నీటి విడుదల నిలిపివేతతో పొలాలు ఎండుతున్నాయని సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. మోటార్ల మరమ్మత్తులు పూర్తయ్యాయని శుక్రవారం నుంచి నీరు ఆయకట్టుకు అందుతుందని సంబంధిత అధికారి తెలిపారు. వేసవిలో నీటి ఎద్దడి సమస్య తలెత్తకుండా మిషన్ భగీరథ అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎంపీపీ సూచించారు. ఈ సమావేశంలో తహసీల్దార్ హుస్సేన్, ఎంఈఓ తరి రాము, వ్యవసాయాధికారి కంచర్ల మాధవరెడ్డి, పశువైద్యాధికారి అశోక్‌కుమార్, ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారి సరళ, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

సమస్య పరిష్కారమయ్యేలా చూడాలి

మిర్యాలగూడ అర్బన్ : ఈ నెల 6న హైదరాబాద్ విద్యుత్ సౌధలో అన్ని సంఘాలతో నిర్వహించనున్న చర్చలతో ఉద్యోగుల సమస్యలు పరిష్కరించే విధంగా ఉన్నతాధికారులు కృషి చేయాలని జేఏసీ నాయకులు మారం శ్రీనివాస్, ఎల్.వెంకయ్య అన్నారు. శుక్రవారం స్థానిక కార్యాలయంలోర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. వేతన సవరణపై కొంత కాలంగా అనేక విధాలుగా ఆందోళనలు చేస్తున్నా పట్టించుకోవడం లేదని దీంతో దశల వారీగా నిరసనలు తెలిపామన్నారు. దీంతో దిగి వచ్చిన యాజమాన్యం చర్చల కోసం అన్ని సంఘాలను ఆహ్వానించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఆర్సీ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, హరికిషన్, శ్రీనివాస్, ఈశ్వర్ తదితరులున్నారు.

సామాన్యులపై భారం మోపుతున్న కేంద్రం



ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న ఎం సీపీఐయూ నాయకులు

మిర్యాలగూడ అర్బన్ : ఎనిమిదేళ్ల క్రితం రూ.4వందలు ఉన్న వంట గ్యాస్ ధరను 1,176 రూపాయలకు పెంచి పేద, మధ్యతరగతి ప్రజల నడ్డివిరుస్తుందని ఎంసీపీఐయూ జిల్లా కార్యదర్శి వస్కుల సైదమ్మ అన్నారు. శుక్రవారం వంట గ్యాస్ ధరను పెంచడాన్ని నిరసిస్తూ మండలంలోని యాద్గార్‌పల్లి గ్రామంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ విధానాలతో మహిళలు కట్టెల పొయ్యిపై వంటలు చేసే విధంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే పెంచిన ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వస్కుల మట్టయ్య, నాయకులు లింగానాయక్, కాశి, సైదమ్మ, వీరయ్య, శేఖర్, సైదులు, స్నేహ, పరమేష్, సందీప్, ఇద్దయ్య తదితరులున్నారు.

పేదలను దోచుకుంటున్న బీజేపీ ప్రభుత్వం



మిర్యాలగూడ : మోదీ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నాయకులు



హాలియాలో వంటావార్పు లో ఎమ్మెల్యే భగత్, ట్రైకార్ చైర్మన్ రాంచందర్‌నాయక్



దేవరకొండ : ధర్నానుద్దేశించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్

దేవరకొండ : కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం దేవరకొండలోని ఆర్డీఓ కార్యాలయం ఎదుట బీఆర్ఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నా కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, ఎంపీపీలు నల్లగాసు జాన్‌యాదవ్, వంగాల ప్రతాప్‌రెడ్డి, నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి, టీవీఎన్.రెడ్డి, దస్రూనాయక్, చంద్రశేఖర్‌రెడ్డి, వల్లపురెడ్డి, ముత్యాల సర్వయ్య, లోకసాని తిరుపతయ్య, చింతపల్లి సుభాష్, అర్వపల్లి సరిత, శిరందాసు కృష్ణయ్య, కేసాని లింగారెడ్డి ఆయా గ్రామాల బీఆర్ఎస్ సర్పంచులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పేదల గుండెలపై గుదిబండగా..

మిర్యాలగూడ : కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరల కారణంగా పేదల గుండెపై గ్యాస్ బండ గుదిబండగా మారిందని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపుమేరకు గురువారం పట్టణంలో ప్రధాన మంత్రి మోదీ దిష్టిబొమ్మను దహనం చేసి మహాధర్నా నిర్వహించి రోడ్డుపై వంటావార్పు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని మోదీ పాలనలో ధరలు ఆకాశాన్ని అంటుతుండగా పేదల ఆదాయం మాత్రం పాతాళంలోనే ఉంటున్నాయన్నారు. మోదీ ప్రభుత్వంలో పేదల ప్రజలు బతికే పరిస్థితి లేకుండా పోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షుడు చింత రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, కౌన్సిలర్లు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, మండల పార్టీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

పెంచిన ధరలు తగ్గించాలి

హాలియా : కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ధరలను పెంచి పేదలను దోచుకుంటుందని నాగార్జున సాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే నోముల భగత్, ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్ అన్నారు. వంట గ్యాస్ సిలిండర్ ధర పెంపుపై బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం హాలియా పట్టణంలోని ప్రధాన సెంటర్‌లో నిర్వహించి ధర్నాలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మహిళలతో కలిసి పెంచిన గ్యాస్ ధరల కోసం పట్టణంలో నిరసన ర్యాలీ చేపట్టారు. మోదీ డౌన్ ..డౌన్ అంటూ నినాదాలు చేశారు. ప్రధాన సెంటర్‌లో కట్టెల పొయ్యితో వారు వంట చేశారు. అనంతరం ఎమ్మెల్యే, ట్రైకార్ చైర్మన్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు లింగారెడ్డి, వివిధ మండలాల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, జెడ్పీటీసీలు, ఎంపీపీలు, మున్సిపల్ చైర్‌పర్సన్లు, మండల కోఆప్షన్లు, కౌన్సిలర్లు, మహిళ మండల, పట్టణ అధ్యక్షురాళ్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, గ్రామశాఖ అధ్యక్షులు, యూత్ అధ్యక్షుడు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు ఉన్నారు.

విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదవాలి



విద్యార్థులకు సూచనలిస్తున్న శంకరయ్య

కొండమల్లేపల్లి : పదో తరగతి వార్షిక పరీక్షలకు ప్రణాళికబద్ధంగా సిద్ధం కావాలని స్టేట్ అబ్జర్వర్ మాదగాని శంకరయ్య అన్నారు. శుక్రవారం కొండమల్లేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలకు హాజరుకావాలని, సమయస్ఫూర్తితో వ్యవహరిస్తూ ప్రశ్నలకు జవాబు రాయాలని సూచించారు. పరీక్ష విధానం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం మంద సత్యనారాయణ, ఉపాధ్యాయులు చెరుపల్లి శ్రీనివాసులు, ఎబినైజర్, సముద్రాల శ్రీనయ్య, కొర్ర లోక్య నాయక్, శ్రీపతిరావు, నల్లా నరసింహా, జనార్దన్ రెడ్డి, వెంకటేశ్వర్లు, లక్ష్మయ్య, కళమ్మ, సరస్వతి, నహీద, షమీమ్, ఉమా మహేశ్వరి, లక్ష్మి, దయాకర్, దేవకుమార్, సూర్య, చంద్రయ్య, జగదీశ్, అజహర్, సైదానాయక్ పాల్గొన్నారు.

స్టాళ్ల కేటాయింపునకు టెండర్లు ఆహ్వానం

దేవరకొండ : దేవరకొండ ఆర్టీసీ డిపో పరిధిలోని దేవరకొండ, కొండమల్లేపల్లి, మాల్, చందంపేట బస్టాండ్‌లలో ఖాళీగా ఉన్న వివిధ రకాల స్టాళ్ల కేటాయించేందుకు టెండర్లను ఆహ్వానిస్తున్నట్లు డిపో మేనేజర్ రాజీవ్ ప్రేమ్‌కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. దేవరకొండ బస్ స్టేషన్‌లో - 8, కొండమల్లేపల్లి కొత్త బస్ స్టేషన్‌లో -3, పాత బస్ స్టేషన్‌లో - 13, మాల్ బస్ స్టేషన్‌లో - 3, చందంపేట బస్ స్టేషన్‌లో -2 చొప్పున టెండర్లను ఆహ్వానిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈనెల 16 వరకు దేవరకొండ డిపోలో దరఖాస్తు ఫారం పొంది టెండర్‌లో పాల్గొనాలని కోరారు. పూర్తి వివరాలకు సెల్. 7382832825కు సంప్రదించాలని కోరారు.

పెన్షనర్స్ భవన నిధికి రూ.10వేలు విరాళం



విరాళం అందజేస్తున్న ముత్యాలు

దేవరకొండ : దేవరకొండ పట్టణంలోని పెన్షనర్స్ భవన నిధికి రిటైర్డ్ ఉద్యోగి వనం ముత్యాలు శుక్రవారం రూ.10,116 విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్ష, కార్యదర్శులు తాడిశెట్టి నర్సింహా, అంకం చంద్రమౌళీలు మాట్లాడారు. భవన అభివృద్ధికి రిటైర్డ్ ఉద్యోగులు, దాతలు అందిస్తున్న సాయం మరువలేదనిదన్నారు. కార్యక్రమం లో దామోదర్‌రెడ్డి, లింగయ్య, నారాయణరెడ్డి, యూసుఫ్‌షరీఫ్, యాదగిరి పాల్గొన్నారు.

శాసనమండలి డిప్యూటీ చైర్మన్‌కు సన్మానం



బండా ప్రకాశ్‌ను సన్మానిస్తున్న ముదిరాజ్, బీసీ సంఘాల నాయకులు

మిర్యాలగూడ టౌన్ : తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు, తెలంగాణ శాసనమండలి డిప్యూటీ చైర్మన్‌గా ఎన్నికై మొదటి సారిగా మిర్యాలగూడకు వచ్చిన డాక్టర్ బండా ప్రకాశ్‌ను శుక్రవారం స్థానిక కనకదుర్గ ఫంక్షన్‌హాల్‌లో ముదిరాజ్, బీసీ సంఘాల నాయకులు ఘనంగా సన్మానించారు. సన్మానించిన వారిలో బీజేపీ సీనియర్ నాయకులు బంటు సైదులు, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకుడు కోలా సైదులు, పీఏసీఎస్ చైర్మన్ బంటు శ్రీనువాస్, మహిళా నాయకురాల్లు కవిత, జయమ్మ, సావిత్రి, బంటు వెంకటేశ్వర్లు, జయరాజు, బంటు నాగరాజు, అశోక్ పాల్గొన్నారు.

మిర్యాలగూడ : శాసనమండలి డిప్యూటీ చైర్మన్‌గా ఎన్నికైన బండా ప్రకాశ్ శుక్రవారం నల్లగొండ జిల్లాకు రాగా ఆయనని శుక్రవారం మాడుగులపల్లి మండల ముదిరాజ్ సంఘం నాయకులు సంఘం జిల్లా అధ్యక్షుడు వెలుగు రవి ఆధ్వర్యంలో కలిసి పూలమాల, శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు తవిటి సైదులు, లక్ష్మణ్, నాగరాజు పాల్గొన్నారు.

విద్యార్థినులకు అండగా షీ టీం



అవగాహన కల్పిస్తున్న టౌ టౌన్ ఎస్ఐ

మిర్యాలగూడ అర్బన్ : ఎవరైనా ర్యాగింగ్‌కు పాలపడితే ధైర్యంగా షీటీం దృష్టికి తీసుకురావాలని విద్యార్థినులకు టూ టౌన్ ఎస్ఐ ఎస్. కృష్ణయ్య సూచించారు. శుక్రవారం పట్టణంలోని మీనా ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థినులకు యాంటి ర్యాగింగ్, ఆన్‌లైన్‌లో జరుగుతున్న మోసాలు వంటి విషయాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాలలో కాని. బయట కాని సమస్యలు ఎదురైతే కుంగిపోకుండా డయల్ 100 కు ఫోన్ చేసి సమాచారం అందించాలని, ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని, వేధింపులకు పాల్పడే వారిని గుర్తించి చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇతర పోలీస్ సిబ్బంది ఉన్నారు.

అనంతమ్మ మృతి బాధాకరం

చింతపల్లి : మండల పరిధిలోని నెల్వలపల్లి గ్రామానికి చెందిన ఎంపీటీసీ బూరుగు ధనమ్మ అత్త బూరుగు అనంతమ్మ మృతి బాధాకరమని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మృతి చెందడంతో ఆమె మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వర్కాల గ్రామంలో ఇరువురు బీఆర్ఎస్ కార్యకర్తలు మృతి చెందడంతో వారి మృతదేహాలపై పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు దొంతం చంద్రశేఖర్‌రెడ్డి, నట్వ గిరిధర్, విద్యాసాగర్‌రావు, ఎల్లంకి అశోక్, విజంమూరు రవి, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

మాడ్గులపల్లిలో 'ప్రజల వద్దకు ఆర్టీసీ'



మాట్లాడుతున్న ఆర్టీసీ డీఎం పాల్

మిర్యాలగూడ : మాడ్గులపల్లి మండలంలో శుక్రవారం మిర్యాలగూడ డిపో మేనేజర్ శ్రీ పాల్ ఆధ్వర్యంలో 'ప్రజల వద్దకు ఆర్టీసీ' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎం శ్రీపాల్ మాట్లాడుతూ ప్రజలు ఆయా ప్రాంతాలకు వెళ్లేందుకు వీలుగా బస్సు సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. టీఎస్‌ఆర్టీసీ ప్రయాణీకు సౌకర్యార్థం అనేక రాయితీలను కల్పిస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

యువజన కాంగ్రెస్ బలోపేతానికి కృషిచేయాలి



సమావేశంలో మాటాడుతున్న నాయకులు

కొండమల్లేపల్లి : యువజన కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలని కొండమల్లేపల్లి ఎంపీపీ దూదిపాల రేఖశ్రీధర్‌రెడ్డి కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన యువజన కాంగ్రెస్ నాయకుల సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. గ్రామ స్థాయి నుంచి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, జగన్‌నాయక్, రమావత్ రాజునాయక్, మంగ్యానాయక్, పెద్దిశెట్టి మహేందర్, చేపూరి కార్తీక్, ఎండీ ఖదీర్, నాగేంద్ర, రమావత్ సేవానాయక్, రమేశ్‌నాయక్ పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి

హాలియా : మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని సీడీపీఓ గందం పద్మావతి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో భాగంగా ఐసీడీఎస్ అనుముల ప్రాజెక్టు ఆధ్వర్యంలో శుక్రవారం అనుముల అంగన్‌వాడీ కేంద్రంలో 9వ వార్డు కౌన్సిలర్ తెక్కెళ్లపల్లి యల్లమ్మతో పాటు గర్భిణులు, బాలింతలు, ప్రీస్కూల్ పిల్లలు, తల్లులు అంగన్‌వాడీ టీచర్స్, ఆయాలను ఘనంగా సన్మానించారు. అనంతరం సీడీపీఓ పద్మావతి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్స్, ఆయాలు, మహిళలు తదితరులు ఉన్నారు.



కౌన్సిలర్ యల్లమ్మను సన్మానిస్తున్న సీడీపీఓ పద్మావతి